"మధురమైన పిల్లలూ - ఇప్పుడు శ్రీమతంపై మనసు మరియు బుద్ధి యొక్క భ్రమింపజేయడము ఆపండి, ఒక్క తండ్రితో సంబంధాన్ని జోడించి బుద్ధియోగం పెట్టుకున్నట్లయితే అన్ని బంధనాలు సమాప్తమైపోతాయి"

ప్రశ్న:- తండ్రి సంగమములో మీ చేత ఏ పురుషార్థము చేయిస్తారు, అది మొత్తం కల్పమంతటిలో జరగదు?

జవాబు:- బంధనాల నుండి బుద్ధియోగం తొలగించి సంబంధాలతో బుద్ధియోగం జోడించే పురుషార్థాన్ని ఇప్పుడు తండ్రి మీ చేత చేయిస్తారు. ఈ సమయంలోనే ఒక వైపు మిమ్మల్ని సంబంధం లాగుతుంది, మరొక వైపు బంధనం లాగుతుంది. ఈ యుద్ధం కొనసాగుతూ ఉంటుంది. ఆసురీ బంధనాల నుండి ఈశ్వరీయ సంబంధంలోకి వచ్చే సమయము ఇదే ఎందుకంటే ఈశ్వరుడిని యథార్థ రూపంలో మీరు ఇప్పుడు తెలుసుకున్నారు. ఈశ్వరుడిని సర్వవ్యాపి అని అనడంతో సంబంధం జోడింపబడేందుకు బదులుగా తెగిపోతుంది, బుద్ధి విరుద్ధంగా అయిపోతుంది, అందుకే ఇప్పుడు యథార్థ పరిచయము లభించింది కనుక సంబంధంలోకి వచ్చే పురుషార్థము చేయండి.

గీతము:- ఓర్పు వహించు మానవా... (ధీరజ్ ధర్ మనువా...)

ఓంశాంతి. మనుష్యమాత్రుల యొక్క మనసు మరియు బుద్ధి అనగా ఆత్మ యొక్క మనసు మరియు బుద్ధి ఏదైతే ఉందో, అది అనేక రకాల భ్రమలలో భ్రమిస్తూ ఉంటుంది. ఇక్కడ పిల్లలైన మీరు అనేక రకాల భ్రమించడము నుండి విడుదలయ్యేందుకు పురుషార్థం చేస్తున్నారు. నా మనసు భ్రమిస్తుందని ఆత్మ అంటుంది. ఇప్పుడు తండ్రి అంటారు, మీరు భ్రమించవలసిన అవసరం లేదు. అర్ధకల్పం మీ మనసు, బుద్ధి భ్రమిస్తూ-భ్రమిస్తూ హైరానా పడిపోయింది. ఇప్పుడు శ్రీమతంపై మనసు, బుద్ధిని భ్రమింపజేయడము ఆపి వేయండి. బుద్ధి యోగాన్ని ఒక్క వైపే జోడించండి, దేహాభిమానంలోకి వచ్చి చాలా భ్రమించారు. అనేక రకాల మిత్ర-సంబంధీకులు మొదలైనవారి బంధనం ఉంటుంది. తండ్రి అంటారు - వారందరినీ విడిచిపెట్టండి, ఒక్కరితో సంబంధాన్ని జోడించండి. మా మనసు చాలా భ్రమిస్తుంది. ఒక్కరి సంబంధంలో నిలవలేకపోతుంది అని అంటారు. ఇటువంటి మధురాతి-మధురమైన అనంతమైన సుఖాన్ని ఇచ్చే తండ్రితో యోగము పక్కాగా ఉంచుకోవాలి, బుద్ధి ఎక్కడా కూడా భ్రమించకూడదు అని మేము కోరుకుంటాము కూడా. తండ్రి అంటారు, అర్ధకల్పం నుండి ఆసురీ మతంపై భ్రమిస్తూ-భ్రమిస్తూ మీరు హైరానా పడిపోయారు. ఇప్పుడు ఈ భ్రమించడాన్ని విడిచిపెట్టండి. నేను ఆత్మను - ఇది మరిచిపోవడం వలన నేను దేహాన్ని అని భావిస్తారు. కావున దేహములతో సంబంధం ఏర్పడుతుంది. వాటిని తెంచేయండి అని బాబా అనరు, కానీ ఈ మృత్యులోకం యొక్క బంధనంలో ఉంటూ ఈశ్వరీయ సంబంధాన్ని స్మృతి చేయండి. ఇది బంధనము, అది సంబంధము. బంధనము దుఃఖానికి సంబంధించినది. సంబంధము సుఖానికి సంబంధించినది. బంధనము మరియు సంబంధము రెండూ వేర్వేరు. బంధనము అన్న పదము పాత ప్రపంచానికి సంబంధించినది, సంబంధము అన్న పదం కొత్త ప్రపంచానికి సంబంధించినది. ఇప్పుడు మీరు కొత్త ప్రపంచానికి యజమానులుగా అయ్యేవారు, కావున కొత్త ప్రపంచంతో సంబంధాన్ని జోడించండి. ఈ బంధనంలో ఉంటూ సంబంధము కోసం పురుషార్థం చేయాలి. సంబంధం ఎవరితో పెట్టుకోవాలి? మన్మనాభవ, మధ్యాజీభవ అని చెప్పేవారైతే ఎవ్వరూ లేరు, అనంతమైన తండ్రితో మరియు అనంతమైన సుఖం యొక్క వారసత్వంతో సంబంధం పెట్టుకోండి అని చెప్పేవారు ఎవ్వరూ లేరు. తండ్రే ఈ సంబంధాన్ని జోడింపజేస్తారు. మీరు బంధనంలో ఉన్నప్పుడు మీ చేత పురుషార్థం చేయించే మనుష్యులెవరూ ఉండరు. బంధనం నుండి విడిపించి సంబంధంలోకి తీసుకువెళ్ళేవారు తండ్రి ఒక్కరే. బంధనం మాయావి రాజ్యంలో ఉంటుంది, సంబంధము రామరాజ్యంలో లేక ఈశ్వరీయ రాజ్యంలో ఉంటుంది, దానిని ఈశ్వరీయ రాజ్యము మరియు దీనిని ఆసురీ రాజ్యము అని అంటారు ఎందుకంటే సత్యయుగాన్ని ఈశ్వరుడు స్థాపన చేస్తారు. అందులో ఉన్నత పదవిని పొందేందుకు పిల్లలైన మీ చేత పురుషార్థం చేయిస్తారు. ఇప్పుడు మీరు సంగమయుగంలో ఉన్నారు. కేవలం సంగమయుగంలోనే సంబంధము యొక్క పురుషార్థం ఉంటుంది, ఇంకే యుగంలోనూ ఈ పురుషార్థం ఉండదు.

తండ్రి అంటారు, నేను వచ్చి బంధనం నుండి విడిపించి సంబంధముతో బుద్ధి యోగాన్ని జోడింపజేస్తాను. సత్యయుగంలో కొత్త సంబంధం యొక్క ప్రారబ్ధము ఇప్పటి పురుషార్థం ద్వారానే లభిస్తుంది. ఎవరికైతే సంబంధం గురించి తెలియనే తెలియదో, వారు పురుషార్థం ఎలా చేస్తారు. ఒక వైపు సంబంధం లాగుతుంది, ఇంకొక వైపు బంధనం

లాగుతుంది - ఇలా అయితే తప్పకుండా జరుగుతుంది. ఈ యుద్ధం జరుగుతుంది. సత్య, త్రేతా యుగాలలో సంబంధం యొక్క విషయమే లేదు. ద్వాపర, కలియుగాలలో కూడా సంబంధం యొక్క విషయమే లేదు. సంగమములోనే సంబంధం మరియు బంధనం యొక్క ధ్యానము ఉంటుంది. ఆసురీ బంధనం నుండి ఈశ్వరీయ సంబంధంలోకి వెళ్తున్నామని ఇప్పుడు మీకు తెలుసు. సంగమము ఉన్నదే పురుషార్థం యొక్క యుగము. మీకే బంధనం మరియు సంబంధం గురించి తెలుసు. ఆసురీ బంధనంలోకి రావణుడు తీసుకువచ్చాడు. ఈశ్వరుడు తిరిగి ఈశ్వరీయ సంబంధంలోకి తీసుకువెళ్తారు. తండ్రి మీ బుద్ధి యోగాన్ని తమతో జోడింపజేస్తారు, దాని వలన మీరు స్వర్గానికి యజమానులుగా అవుతారు. భక్తిలో ఏ పురుషార్థమైతే చేస్తారో, అది అయథార్థమైనది. యథార్థ పురుషార్థాన్ని పరమపితయే చేయిస్తారు. సర్వవ్యాపి యొక్క జ్ఞానం ద్వారా పరమాత్మతో సంబంధము ఏర్పడదు, ఇంకా తెగిపోతుంది. ఇప్పుడు మీరు ఒక్క తండ్రితో బుద్ధియోగం జోడించారు మరియు స్వర్గము, వైకుంఠం యొక్క రాజ్యం కోసం మీరు పురుషార్థం చేస్తున్నారు. శాస్త్రాలలోనైతే భగవానువాచ అర్జునుడి కోసము అని రాసేశారు. కేవలం ఒక్క అర్జునుడే ఏమైనా ఉంటారా. భగవంతుడు రాజయోగాన్ని అయితే చాలామందికి నేర్పించి ఉంటారు కదా. లేదంటే స్వర్గం యొక్క రాజధాని ఎలా స్థాపన అవుతుంది. మేము భవిష్య జన్మ-జన్మాంతరాల కోసం పురుషార్థం చేస్తున్నామని చెప్పే మనుష్యులు ప్రపంచంలో ఎవ్వరూ ఉండరు. ఇది కేవలం బ్రాహ్మణులైన మీరే చేయగలరు. మా దైవీ రాజధాని డ్రామానుసారంగా తప్పకుండా స్థాపన అవ్వాల్సిందేనని నిశ్చయముంది. మనం కోరుకోకపోయినా కూడా తప్పకుండా జరుగుతుంది. స్థాపన జరగకుండా ఉండడము అన్నది అసంభవము. డ్రామా తప్పకుండా స్థాపన చేయిస్తుంది. డ్రామా కల్పక్రితం వలె మన చేత తప్పకుండా పురుషార్థం చేయిస్తుంది. కానీ శ్రీమతముపై నడవాలి. డ్రామా అని అంటూ మీ మతాన్ని నడిపించకూడదు. మీకు తెలుసు, డ్రామానుసారంగా భారత్ స్వర్గంగా తప్పకుండా అవ్వనున్నది, అయినా ఉన్నత పదవి కోసం శ్రీమతంపై పురుషార్థం చేయిస్తారు. సమయము గురించి కూడా చెప్తారు. డ్రామా ప్లాను అనుసారంగా తండ్రి వచ్చారు. వారంటారు, ఈ సంగమయుగము పురుషార్థము చేయాల్సినటువంటి యుగము. పతితము నుండి పావనంగా అవ్వాలి. సంగమానికి చాలా మహిమ ఉంది. అది నదులు మరియు సాగరము యొక్క సంగమము, మీ ఈ సంగమమైతే ఇప్పుడే జరుగుతుంది. తండ్రి అంటారు, నేను ప్రతి సంగమయుగంలో వస్తాను. మొత్తం ప్రపంచము తప్పకుండా పతితంగా అవ్వనున్నది. తిరిగి ప్రపంచం పతితము నుండి పావనంగా తప్పకుండా అవ్వనున్నది. మనుష్యమాత్రులు ఎవరైతే ఉన్నారో, అందరూ లెక్కాచారాలను పూర్తి చేసుకొని తప్పకుండా పావనంగా అవ్వాలి. ఇది వినాశనం యొక్క సమయము, పావనంగా అవ్వకుండా ఏ ప్రేయసి, ప్రియుడైన పరమపిత పరమాత్మ వెనుక వెళ్ళలేరు. మీరు చూసారు, మిడతలు ఎగిరేటప్పుడు వాటికి ఒక లీడర్ ఉంటుంది, దాని వెనుకే గుంపు అంతా ఎగురుతుంది. ఇది కూడా అలాంటిదే. పుష్పాలుగా తయారుచేసేందుకు ప్రియుడు వచ్చారు. మీరు ఇప్పుడు పావనంగా అవుతారు, నేను ఎప్పుడైతే తిరిగి వెళ్తానో, అప్పుడు లెక్కలేనంతమంది ప్రేయసులైన ఆత్మలైన మీరందరూ నా వెనుక పరుగులు తీస్తూ వస్తారు. ప్రేయసులైన మీకు కూడా తెలుసు, మేము ఈ శరీరం విడిచి ప్రియుని వెనుక వెళ్ళిపోతాము. భగవంతుడు ఒక్కరే, భక్తులు అనేకమంది. కొందరు కొందరిని నమ్ముతారు, మరికొందరు ఇంకొకరిని నమ్ముతారు. అసలు ప్రపంచమే తయారవ్వలేదు అని కొందరంటారు. ఎవరు ఏది అంటే అది నమ్మారు, తమ మతమును లేక మనుష్య మతమును భ్రమ అని అంటారు. తండ్రి వచ్చి అన్ని భ్రమల నుండి విడిపిస్తారు. ఇది ఉన్నదే దుఃఖధామము. ఇప్పుడు సుఖధామంలోకి వెళ్ళేందుకు శ్రీమతం లభిస్తుంది. నిరాకారుడైన తండ్రి మతం లభిస్తుంది. సాకార మనుష్యుల ద్వారా ఎప్పుడూ శ్రీమతము లభించదు. రావణ రాజ్యములో ఆసురీ సంప్రదాయం కలవారు శ్రేష్ఠంగా అవ్వడానికి పరమపిత పరమాత్మ తప్ప ఎవ్వరూ శ్రీమతాన్ని ఇవ్వలేరు. రోజు రోజుకు మనుష్యులు ఇంకా భ్రష్టమవుతూ ఉంటారు. వారందరిది దిగే కళ, మీది ఇప్పుడు ఎక్కే కళ. మీరు బ్రాహ్మణుల నుండి దేవతలుగా అవుతారు, మళ్ళీ దిగే కళ ప్రారంభమవుతుంది. దేవతల నుండి క్షత్రియులుగా, వైశ్యులుగా, శూద్రులుగా అవుతారు. ఇప్పుడిది ఎక్కే కళ. మీరు ఎక్కే కళలోకి వెళ్ళే సమయమున మీ కారణంగా సర్వులకు మేలు జరుగుతుంది. అందరూ ముక్తిధామంలోకి వెళ్ళిపోతారు మరియు మీరు జీవన్ముక్తిలోకి వెళ్ళిపోతారు. భారత్ ఎప్పుడూ ఖాళీ అవ్వదు. స్వర్గం ఉన్నప్పుడు ఇతర ఖండాలు ఉండవు. ఇస్లాములు, బౌద్ధులు మొదలైనవారు తర్వాత వస్తారు. వారికన్నా ముందు చంద్రవంశీయుల రామరాజ్యం ఉండేది. వారికన్నా ముందు సూర్యవంశీయులైన లక్ష్మి-నారాయణుల రాజ్యం ఉండేది. క్రైస్తు లేనప్పుడు బౌద్ధులు ఉండేవారు, బౌద్ధులు లేనప్పుడు ఇస్లాములు ఉండేవారు. ఇస్లాములు లేనప్పుడు రామరాజ్యం ఉండేది. వారికన్నా ముందు సూర్యవంశీయులు ఉండేవారు. ఇప్పుడు సూర్యవంశీయులు, చంద్రవంశీయులు ఇరువురూ లేరు. తండ్రి వచ్చి మూడు ధర్మాలను స్థాపన చేస్తారు. బ్రహ్మ ముఖ వంశావళి సత్యమైన బ్రాహ్మణులైన మీరు దేవతలుగా అయ్యేందుకు పురుషార్థం చేస్తున్నారు. శూద్రులు పురుషార్థం చేయరు, బ్రాహ్మణులకే బ్రహ్మ ద్వారా శ్రీమతం లభిస్తుంది, దానితో మీరు శ్రేష్ఠమైన దేవతలుగా అవుతారు. ఇంకా కొద్ది సమయమే ఉంది - ఇక

వినాశనం వచ్చేసినట్లే. పరిస్థితులు పాడైపోతూ ఉంటాయి. పాడైపోవడానికి సమయం పట్టదు. ఒకవేళ ఒకరు బాంబు వేస్తే ఇంకొకరు కూడా వేయడం మొదలుపెడతారు. మీరు సూక్ష్మవతనం, మూలవతనం, వైకుంఠాన్ని చూసి వస్తారు. సాక్షాత్కారం జరుగుతుంది. కృష్ణపురి యొక్క సాక్షాత్కారం కూడా జరుగుతుంది, ఇకపోతే, అక్కడకు వెళ్ళలేరు. ఎప్పుడైతే శివబాబా తమతో పాటు తీసుకువెళ్తారో, అప్పుడే వెళ్ళే సమయం వస్తుంది, లేదంటే కేవలం సాక్షాత్కారము జరుగుతుంది.

ఇప్పుడు ఈశ్వరుడినైన నాతో మీ సంబంధం జోడించబడింది. మీ వీపు రావణ రాజ్యం వైపు ఉంది. ముఖం రామ రాజ్యంవైపు ఉంది. ఇప్పుడు మీరు బ్రాహ్మణ వర్ణములో ఉన్నారు. వర్ణాలు అవినాశీ. ప్రజాపిత బ్రహ్మా పిల్లలైన బ్రాహ్మణులు తప్పకుండా కావాలి. బ్రాహ్మణులైన మీకు వారసత్వం తాతగారి నుండి లభిస్తుంది. స్వర్గ స్థాపన చేసేవారు, రాజయోగం నేర్పించేవారు శివబాబా. ఈ ఈశ్వరీయ వారసత్వం అర్ధకల్పం కొనసాగుతుంది, ఆ తర్వాత ఆసురీ వారసత్వం లభిస్తుంది. ఎక్కే కళ 21 జన్మల తర్వాత పూర్తవుతుంది. ఆ తర్వాత ఆసురీ రాజ్యం మొదలవుతుంది, ఈ రావణుడు అసురుడు. పరమపిత పరమాత్మను బిందువు వలె ఉంటారని అంటారు. శివుని రూపమేమిటో ప్రపంచానికి తెలియదు. ఇంత పెద్ద లింగమని వారు భావిస్తారు. బాబా అంటారు, ఏ విధముగా ఆత్మలైన మీ రూపము బిందువు వలె ఉంటుందో, అలాగే పరమాత్మనైన నా రూపం కూడా బిందువు వలె ఉంటుంది. ఏ విధముగా మీరు మెరుస్తున్న సితారనో, అలాగే నేను కూడా మెరుస్తున్న సితారను. నేను సదా పరంధామంలో ఉంటాను, జనన-మరణాలలోకి రాను. మీరు జనన-మరణాలలోకి వస్తారు. నేను పతిత-పావనుడిని కనుక తప్పకుండా నేను పరంధామంలో ఉండవలసి ఉంటుంది. ఇప్పుడు నేను మిమ్మల్ని పావనంగా చేస్తున్నాను. ఇది చాలా భారీ ఆకర్షణ. (ప్రాప్తి చాలా ఉంది) 21 జన్మల కోసం మీరు విశ్వానికి యజమానులుగా అవుతారు. పాత ప్రపంచాన్ని కేవలం బుద్ధియోగం ద్వారా మర్చిపోవాల్సి ఉంటుంది. ఈ కొడుకును లేక ఈ ధనమును ఈశ్వరుడు ఇచ్చారని అంటారు కూడా. ఇప్పుడు తండ్రి అంటారు, ఇవన్నీ ఇప్పుడు సమాప్తం కానున్నాయి. ఇవి అసలు ఏమీ కావు, వీటిపై మమకారాన్ని తెంచండి. భగవంతుడు మీ నుండి వీటిని తీసుకొని ఏం చేస్తారు? కేవలం మీరు మమకారాన్ని తొలగించండి. ఇదైతే చాలా తక్కువ. నేను దీనికి రిటర్న్ గా మీకు స్వర్గం యొక్క వారసత్వాన్ని ఇస్తాను. ఎలాగైతే తండ్రి కొత్త ఇంటిని నిర్మించేటప్పుడు పాతదాని నుండి మమకారం తొలగిపోయి కొత్తదానితో జోడించబడుతుంది. ఈ పాత ప్రపంచము భస్మం అవ్వాల్సిందేనని పిల్లలైన మీకు తెలుసు. ఇప్పుడు మనం కొత్త ప్రపంచములోకి వెళ్ళాలి అందుకే మమకారాన్ని తొలగించి కొత్తదానితో జోడించాలి. కలియుగం తర్వాత సత్యయుగం రావాలి. ఏ విధంగా రాత్రి తర్వాత పగలు మరియు పగలు తర్వాత రాత్రి వస్తుంది. ఇది మళ్ళీ అనంతమైన పగలు మరియు రాత్రికి సంబంధించిన విషయము. అర్ధకల్పం జ్ఞానం యొక్క ప్రారబ్ధము, అర్ధకల్పం భక్తి ఉంటుంది. ఎప్పుడైతే తమోప్రధానంగా అవుతారో, శిథిలావస్థకు చేరుకుంటారో, అప్పుడు నేను వస్తాను. ఇప్పుడైతే భక్తి కూడా వ్యభిచారిగా ఉంది. నన్ను కణ-కణంలో, రాయి, రప్పలలో ఉన్నారని అంటారు. పూజ చేసేందుకు రాళ్లను పెడతారు. రాయినే శివ అని అంటారు. పూజ కోసమే ఈ రాతి విగ్రహాలను తయారుచేసారు. భక్తి మార్గం యొక్క ఈ సామగ్రి చాలా ఉంది. జన్మ-జన్మాంతరాలు యజ్ఞ-తపాదులు, తీర్థ యాత్రలు మొదలైనవి చేస్తూ, శాస్త్రాలు చదువుతూ వచ్చారు. తండ్రి అంటారు, వీటన్నింటి ద్వారా మీరు నన్ను పొందలేరు. ఓ పతిత-పావనా రండి, అని స్వయం మీరే అంటారు. పతిత ఆత్మలైతే వెళ్ళలేరు. అర్థం చేయించడమైతే చాలా బాగా అర్థం చేయిస్తారు. ఇప్పుడు కొంచెం ఓర్పు వహించండి అని పాట కూడా ఉంది. శ్రీమతముపై నడుస్తూ ఉన్నట్లయితే మీ దుఃఖాలన్నీ దూరమవుతాయి. 21 జన్మల కోసం మీరు మళ్ళీ విశ్వానికి యజమానులుగా అవుతారు. ఒక్క పారలౌకిక తండ్రియే స్వర్గ వారసత్వాన్ని ఇస్తారు. అక్కడ దుఃఖం యొక్క విషయమేమీ ఉండదు. మీరు 5,000 సంవత్సరాల తర్వాత తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకునేందుకు వచ్చారు. ఎవరైతే వచ్చి ఎంతో కొంత వింటారో, వారు కూడా స్వర్గంలోకి వస్తారు, కానీ ఉన్నత పదవిని పొందలేరు. ఎంతగా యోగంలో ఉంటారో, అంతగా పవిత్రముగా అవుతూ ఉంటారు మరియు ఉన్నత పదవిని పొందుతారు. శివబాబా స్మృతిలో ఉండాలి మరియు సృష్టి చక్రాన్ని తిప్పాలి, ఇతరులకు కూడా అర్థం చేయించాలి, దీని ద్వారా చాలా ఉన్నత పదవి లభిస్తుంది. తండ్రి అంటారు, అజామిళ్ వంటి పాపుల యొక్క ఉద్ధరణ కూడా జరుగుతుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మృత్యులోకం యొక్క బంధనాలలో ఉంటూ సుఖపు సంబంధాన్ని స్మృతి చేయాలి. స్వయాన్ని ఆత్మగా భావిస్తూ మనసును-బుద్ధిని భ్రమించడం నుండి విడిపించాలి.

2. పాత ప్రపంచం సమాప్తం కానున్నది, అందుకే దీనిపై మమకారాన్ని తొలగించాలి. అన్ని భ్రమల నుండి బుద్ధియోగాన్ని తొలగించేందుకు శ్రీమతముపై నడవాలి.

వరదానము:- ఏ విషయానికైనా ఫుల్ స్టాప్ యొక్క బిందువు పెట్టి సమాప్తం చేసే సహజయోగీ భవ

అన్ని పాయింట్లకు సారము - పాయింటుగా అవ్వడము. పాయింటు రూపంలో స్థితులై ఉన్నట్లయితే ప్రశ్నార్థకం యొక్క క్యూ సమాప్తమైపోతుంది. ఎప్పుడైనా ఏ విషయంలోనైనా ప్రశ్న వస్తే బిందువు (ఫుల్ స్టాప్) పెట్టండి. ఫుల్ స్టాప్ పెట్టడానికి సహజమైన స్లోగన్ - ఏదైతే జరిగిందో, ఏదైతే జరుగుతుందో, ఏదైతే జరగబోతుందో అది మంచే జరుగుతుంది ఎందుకంటే సంగమయుగం ఉన్నదే అతి మంచిది. మంచిది అని అనడముతో మంచిగానే జరుగుతుంది, దీనితో సహజయోగీ జీవితం యొక్క అనుభవం చేస్తూ ఉంటారు.

స్లోగన్:- స్నేహమే సహజమైన స్మృతికి సాధనము, స్నేహములో ఇమిడిపోవడము అనగా సహజయోగిగా అవ్వడము.